# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్
మత్యవిలాసం వీధి
కార్వేటినగరం
కార్వేటినగరం పోస్టు & మండలం
చిత్తూరు జిల్లా
ఫోన్ నెం. 9550409050

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 14 /డి.నెం. 39 / 24, తేది. 17 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ ఎస్.ఎమ్. తమీజుద్దీన్, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ గతంలో దాదాపు 5 సంవత్సరములు ముందుగా Power Purchase Agreement P.P.A అనే విధానం కల్గియుండి సదరు అగ్రిమెంటు ప్రకారం ముందుగానే కొనుగోలుచ ధరలు నిర్ణయింపబడి న్యాయ సమ్మతంగా వినియోగదారులకు తెలియజేసి విద్యుత్ కొనుగోలు చేయడం జరిగి ప్రజలకు వినియోగదారులకు పంపిణీ చేస్తూ పారదర్శకంగా వ్యాపారం చేసేది. వినియోగదారులకు బహిరంగ మార్కెట్టులో ఏ విక్రయ సంస్థ తక్కువగా కరెంటు విక్రయించేదో తెలిసేది. కేంద్ర ప్రభుత్వం వద్ద గాని, ఇతర ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల గురించి గాని అవగాహన కూడా కలిగేది. అయితే ఈ ప్రభుత్వం 2019 నుండి P.P.A రద్దు పర్చడం వలన కొనుగోలు ధరలు ఆకాశాన్నంటాయి. వినియోగదారులకు పారదర్శకంగా విషయాలు తెలియకపోయాయి. కనుక P.P.A విధానాన్ని కొనసాగించడానికి కృషి చేయాలి.

జ)	ఎపియస్‌పిడిసియల్ క్రింద తెలిపిన విధంగా పునరుత్పాదక సంస్థలతో కొనుగోలు ఒప్పందాలు కలిగి ఉన్నది.

1) 221 వాయు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు - 3887.45 మె.వా.

2) 81 సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు - 3976 మె.వా.

3) 17 బయోమాస్, బయో గ్యాస్ తదితర ఒప్పందాలు - 128.8 మె.వా.

ఎపియస్‌పిడిసియల్ ఏ విద్యుత్ ఒప్పందమును రద్దుపరచలేదు. ఆ॥సం॥ 2022-23లో పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు మొత్తం వినియోగంలో 34.52%. ఇది నిర్దేశిత శాతమైన18 కన్నా ఎక్కువ. అందువలన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలుకు కొత్త పిపిఎలు కుదుర్చుకొనలేదు. ఈ ఒప్పందాలు ఎపియస్‌పిడిసియల్ వెబ్‌సైట్ నందు ఉంచబడినవి.

అదనముగా మొత్తం ఆంధ్రరాష్ట్రమునకు 13003.95 మె.వా. సంప్రదాయ విద్యుత్ ఒప్పందములు కలవు.

2)	A.P.S.P.D.C.L. కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని నింపిన ఋజువును జతరపచడమైనది. అభ్యంతరం వ్యక్తిగతంగా విన్నవించుటకు బహిరంగంగాని, వీడియో సమావేశం ద్వారా గాని 29-1-2024 తేదీన పుత్తూరు డి.ఇ. ఆఫీసులో 5 నిమిషాలు సమయం కేటాయించగలరు.

జ)	ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్ధనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. దీ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**